# కాంతాసమ్మితం

శ్రీ వై. వి. రమణమూర్తి

వసంత ఆలోచిస్తున్నది. ఒంటరిగా కూర్చుంటే ఇలాంటి ఆలోచనలే వస్తాయి. వీటికి తెగ తెగపులంటూ లేదు. భర్త ఆఫీసునుంచి తిరిగివచ్చే దాకా తను ఒంటరిది కాక ఆలోచించక చేసే పనిలేదు. తనచిన్ననాటి తలపులు, ఆశలు, ఆ తర్వాత తనని చూసుకుందుకు ఒక పెళ్ళి కొడుకు రావడం అన్నీ కళ్ళకి కదుతున్నాయి. నిజంగా అప్పుడు పెద్ద భయం వేసింది తనకి. అతను ఊఁ అంటే తన కతనితో పెళ్ళి అయిపోతుంది కాబోలు. తన ఊహాగానాలకి భరతవాక్యం అది. అని భయం. అదృష్టవశాత్తు ఆసంబంధం కుదరలేదు. మళ్ళీ తనలో కోర్కెలు ఆశలు చచ్చినవల్లా బతికాయి. ఆ తర్వాత ఇద్దరు ముగ్గురు తనని చూసుకుందుకు రావడం, ఈ మారు కూడా దాటిపోతే బావుణ్ణు అనుకోడం !! కాని ఆ తర్వాత తనకి పెళ్ళి అంటే ఔత్సుక్యం పోయింది. విధిగా జరగవల్సిన అనేక విషయాలలో అదొకటి. తన యిష్టాయిష్టాలతో నిమిత్తంలేనిదీను. ఈతతంగంమీద తనకి ఇష్టంపోవడమూ బాగానే ఉంది. ఎవర్నీ ఎదిరించా అక్కర్లేదు. తన మనసులో కూడా విచారించక్కర్లేదు. వచ్చిన వాళ్ళంతా తిరిగిపోరు ఎవరో ఒకరు సిద్ధం అవుతారు. తను అందులోనూ అందంగా వుంటుంది కూడాను. తనకి ఆ వరునిపై ఇష్టం ఉందోలేదో అక్కర్లేదు ఎవరికీ. తన పెళ్ళికి సంఘాన్నీ తల్లిదండ్రులనీ కూడా నిందించదుతను. తనకే అక్కర్లేకపోయిందప్పుడు. వాళ్ళదాకా ఎందుకు. కాని అలాంటి తను ఇప్పుడు అలా అనుకోడం లేదు. సుందరం తనను పెళ్ళాడ్డానికి వప్పుకున్నప్పుడు తనేమీ ఫీలింగు అనేది లేకుండా ఒప్పుకుంది. వచ్చే పెళ్ళికొడుకుల్లో ఎంచుకోవల్సింది కనపడలేదు. అది తన ఏడాది అనుభవం.

నాలుగ్గంటలయినట్టుంది. లేచి స్నానం చేసి మంచి చీరకట్టుకు కూర్చుంటే ఆయన వస్తారు. ఏం చీరలో! అందరి చీరలూ చూస్తే కళ్ళు జిగేలుమంటాయి. తన కలాంటి యోగంలేదు. ఉంకోట్లు కనిపించదు—తనూతయారయివచ్చే సరికల్లా సుందరమూ వచ్చాడు, అలిసిపోయిన మొహం అతనూ. వసంత చిరునవ్వుతో విషాదచ్ఛాయలు లేకుండానే అతన్ని సేదతేర్చింది. ఎంత ఏమన్నా అతనువస్తే తనకి హాయిగానే వుంటుంది!! కాఫీతాగిన అనంతరం అతను పొద్దుటిపేపరు తీశాడు. వసంత అతన్ని తిలకిస్తూ కూచుంది. చిత్రమైన ఆలోచనలు వస్తాయి. పొద్దుటినుంచి వేచి కూర్చుంటే ఒకమాటైనా మాట్లాడరు! ఆధునిక నాగరికతమీదే తనకి కోపంవస్తుంటుంది. ఎవరికీ పనిలేకుండావుంటే ఎంత బావుణ్ణు—తనకి కాలంగడవడంఎలా? తనూ చదువుకుని ఉద్యోగంచేస్తే ఇలా ఏడవక్కర్లేకపోయేది—తన భర్త ఎంత మారిపోయారో—పెళ్ళి భర్తా అంటే తనలో ఉన్న వైముఖ్యం నిరాశాభావం పోగొట్టి జీవితం అర్థవంతమైనదేమో అనే ఆసక్తి కల్గించి; జీవిత సంధ్యలో తొలివెలుగు కిరణాలు చూపించి ఉత్సాహపరచి తనలో మళ్ళీ వసంతం వెలయించి, తన ఆశావృక్షం మొగ్గ తొడిగించిన దీయనేనా అనిపిస్తుంది. అదొక మోసమేమో. "హఠాత్తుగా జ్ఞాపకం వచ్చింది అప్పుడప్పుడు వచ్చేవాడని తెలియబట్టి కాని లేకపోతే హడిలిపోయేదాన్ని" అనుకుంది.

"ఇందాక మీ స్నేహితులు పోలీసు రాజారాంగారు వచ్చారు. తక్షణం కల్సుకోవాలిట మీరు." అంది 'పోలీసు' అంటే ఇనస్పెక్టరు—ఆయన్ని తన కళ్ళకి తనవూళ్ళో ఒకపోలీసు పోలికను వుంటాడని తనే ఆపేరెట్టింది. "సరే. ఇప్పుడీయన బైటికి నడుస్తారు కావల్ను. నాపని మళ్ళీ ఎప్పటిలాగే. ఎందుకు చెప్పాను" అనుకుంది.

తను అనుకున్నంతా అయింది. ఆయన వెళ్ళిపోయారు. అప్పుడప్పుడు ఆ పోలీసుగారువచ్చి కబుర్లు చెప్పిపోవడం వసంతకి తెల్సు. కాని ఈపని ఏమిటో అని ఈసారి ఆలోచనలో మునిగింది. రాత్రి ఎనిమిది గంటలకి ఎవరో ఆడ మనిషిని వెంటబెట్టుకుని తిరిగివచ్చాడు తన భర్త. వసంత గుండెలు ఝల్లుమన్నాయి. భర్తలోనూ, పెళ్ళిలోనూ అంత పూర్తిగా *Interest* కోల్పోయిన తనుకూడా గాభరాపడ్డం ఎందుకంటే సమాధానం చెప్పలేదు తను! శల్యపరీక్ష చేద్దాం అంటే అందని అనుభూతి అది—ప్రేమకాబోలు అది. ఆమెకి దుఃఖంకూడా వచ్చినంత పనయింది. ఆ వచ్చిన మనిషి కాంతం అని తెల్సుకునేసరికి తొయ్యా అయిపోయింది వసంత ఆశ్చర్యంతో. "కాంతం ఇక్కడికెలా వచ్చిందో!" అనుకునేలోపల

"రాజారాంగారు నన్నీవేళ బ్రోతల్సు (వ్యభిచార గృహాలు) అన్నీ తిప్పారు—ఇదీ ఒకందుకు మంచిదేలే—" అన్నాడు సుందరం.

వసంతకి మరీ భయంకల్గింది. వ్యభిచార గృహాలకీ ఈయనకీ కాంతానికీ అర్థం కుదరడం లేదు.


"కాంతం! ఈవూరికెలా......"

"నే చెప్తాన్లే. ఆ అమ్మాయికి కావల్సినవేవో చూడు." అన్నాడు—కాంతం దిగులుగా ఉంది, అనారోగ్యంగా.

రాత్రి సుందరం చెప్పాడు. రాజారాంగారు దొంగసాక్ష్యం చెప్పమన్నారు తనని అని. ఈ బ్రోతల్సు నడిపేవాళ్ళని పట్టుకోడానికి. అటువంటివాళ్ళవరో పోలీసులకి తెల్సుకాని సాక్ష్యమే దొరకదుట. అందులో పిల్లలూ చెప్పరు—వాళ్ళకీ ఆ జీవనాధారం పోతుందని—తను మొదట ఒప్పుకోలేదు. అటయితే దొంగసాక్ష్యం వద్దు—అవన్నీ చూసే చెప్పు అన్నారట. సరే చూద్దాం అని ఆయన చెప్పినట్లు చేస్తే ఒకడు కాంతం ఉన్న ఇంటికి తీసుకెళ్ళగా, ఆయన సహాయంతో ఈమెను రక్షించి తీసుకొచ్చారట కాంతం అక్కడికెలావచ్చిందో ఆయనకీ తెలీదు. కాని వాళ్ళు ఈమెని అందులోంచి బైటికి పోనివ్వడంలేదని తెల్సుకున్నాననీ, తను రక్షించినందుకు ఆమె చాలా కృతజ్ఞత చూపిందనీ చెప్పాడు!

"ముఖ్యంగా నాగోడవతీరింది — నా పరువు ప్రతిష్ఠలు మంటగలవకుండాను."

వసంత కుదుటబడింది. కాంతంమీద



జాలికూడా ముంచుకొచ్చింది — ఇక్కడి కెలా వచ్చిందో!

"మీవూళ్ళో మీమీదా, కాంతంమీదా అనుమానాలున్నాయని తెల్సుగదా మరీ ఎలా ఈమెని ఇంట్లో పెట్టుకుంటానన్నారు" అంది. కాని, ఛా. ఏం ప్రశ్న అది. నిజంగా ఆయన తనకంటె ఎంత మంచివారు అభూతల నరకంలోపడి అఘోరిస్తూ, ధనం పెట్టి తనను ఆరాత్రికి కొనుక్కున్న ప్రతివాడు చేసేబలవంతానికి విధిలేక లొంగిపోయే కాంతం తనకళ్లకి కడితే తనూ అలాగే చేస్తుంది.

కాంతాన్ని గురించే ఆలోచనలు తనకి. ఎన్నో మధురస్మృతులు — తను కాపరానికి వెళ్లిన తొలిరోజుల్లో — తలపుకి వచ్చాయి వసంతకి — ఇక్కడికెందుకొచ్చిందీ? కాంతం — తను ఆమెని ఎంతమారిపోయిన పరిస్థితుల్లో చూసిందో తననీ అంతగా మారిపోయినదాన్నే చూస్తుంది కాంతం కూడాను.

## 2

గ్రామదేవత జాతర, దేవుడి కల్యాణం, తప్ప పెద్ద ఉత్సవాలు జరగని ఆపల్లెటూళ్ళో చుట్టుప్రక్కల గ్రామాల వాళ్ళంతా చెప్పుకునేటంత పెద్ద, విశేషం జరిగింది. అది వసంత పెళ్లి. కాంతం పెళ్లి — ఎదురెదురు గుమ్మాలలో అయిదారు రోజుల ఎడంలో జరిగిన వివాహాలు. ఇంటిముందు ఒకటే పెద్ద పందిరి. తను మూడు నిద్రలకు వడికట్టుతో అత్తవారింట్లో కాలు పెట్టేనాడే తెలిసింది ఎదటింటికి కూడా కొత్త కోడలు వచ్చిందని. ఆ అమ్మాయి ఎలా వుంటుందో అనీ కల్సుకోవాలనీ ఉవిళ్ళూరింది. ఆపల్లెటూరు, ఆ మనుషులు పట్నవాసజీవితాని కనుకూలపడ్డ తనకి ఏదో భయంగా తోచేవి. కాని అంత కొత్తదనంలోనూ తాను కొత్తగా చూసిన ఆ కొత్తకోడలుని గురించిన ఆలోచనలతో మూడురోజులు గడిచిపోయినాయి. ఎఱ్ఱగా సన్నగా అందంగా వుండే ఆ అమ్మాయిని పలకరించడం లేదు. తనని చూడ్డానికి వచ్చే పల్లెటూరి అమ్మలక్కలందరూ కబుర్లలో విధిగా ఆ అమ్మాయికీ తనకీ పోలిక తెచ్చి మాట్లాడేవారు. ఎదురు గుమ్మాలు,

# ★ కాంతాసమ్మితం ★

కొత్త కోడళ్లు ఒకేసారే రావడం, ఇద్దరూ అందమైనవారే కావడం విశేషించి ఊరేగింపులు వినోదాలు కనివిని ఎరుగనంతగా జరగడం - అదంతా ఊళ్ళోవాళ్లకి ఎంత చెప్పుకున్నా తరగని పురాణకాలక్షేపం అయిపోయింది. ఆ రోజుల్లో తన జీవితంలో వచ్చిన మార్పునీ, భర్తనీ కూడా గురించి అట్టే ఆలోచించని తను ఆలోచించిన విషయమల్లా ఆ అమ్మాయిని గురించే - ఆ మూడురోజులూ కాగానే ఎవరిళ్ళకి వాళ్ళు వెళ్లిపోయారు - పుట్టిళ్ళకి.

ఆరోజునుంచీ తనలో ఏవేవో కొత్తఆశలు రేకెత్తడానికీ అవి మొగ్గతొడిగి క్రమంగా పూలు విచ్చడానికీ తన భర్తరాసే ఉత్తరాలు కారణం అయ్యాయి. తను వసంతలక్ష్మి కనుక నవ వసంత శోభలాగే అతని యౌవనపు తొలితుణాల్లో బతుకుబాటలో అడుగుపెట్టి అర్థవంతం చేసిందట - తనని ఎందుకంతగా ప్రేమిస్తాడో! అనిపించేది. బహుశా తన అందంచూసి-కాని ఎన్నాళ్ళు నిలుస్తుంది ఆ మోహం? ఇలాంటి నిరాశాపూరితమైన ఆలోచనలు వచ్చినా తన కేమిటో చాలా తృప్తిగా హాయిగావుండేది. ఆఖరికి క్రమంగా ఈయన్ని బాగా ఇష్టపడే పెళ్ళిచేసుకున్నానని తను ఆత్మవంచన చేసుకుంది కూడా. ఇదంతా తన అందానికీ; యౌవనానికీ అతని జోహారులేమో అనిపించినా; తాళికట్టిన యువకుడు, ఏదో రకంగా తనమీద హక్కుకల్గిన అతను అంత ప్రేమ చూపితే ఏమిటో మనసుకి బావుండేది!! కాంతం మొగుడు ఇలాంటి ప్రేమన్నా రాస్తాడా! ఎలా రాస్తాడు చదువురాని వట్టి పొలం పనివాడైతే వాడు. ఈ రకంగా తను కాంతాన్ని గురించి ఆలోచించేది.

తను ఎదురింటిఎఱ్ఱటికొత్తకోడలుకాంతం కంటె ఆరునెలలు ఆలస్యంగా కాపరానికి వెళ్లింది. ఉద్యోగంజూపి మరీ తీసుకెడదామనుకున్న సుందరానికి తన బలవంతంవల్లే తీసుకువెళ్ళక తప్పలేదు - తను ఆయన్ని వదిలి ఉండలేకపోయేది!! ప్రేమంటే పల్లెటూళ్లో కాదుకదా కారడవిలో ఉండమన్నా ఉంటేనే ప్రేమ అని తన సిద్ధాంతం. ఇప్పుడు తన ఉద్దేశాల్లో వచ్చిన మార్పుకి వసంత తనలోనే వింతపడింది.

కాంతం అత్తగారు మొదలైనవారు తరుచు ఏదో వేళలో వీళ్లింటికివచ్చి కబుర్లు చెప్పిపోతూండేవారు. వసంత మాత్రం మొదట్లో ఆ కబుర్లలో కలిసేది కాదు. తన గదిని ఆనుకునివున్న వసారాలో వాళ్ళ మీటింగు. మొట్టమొదట "ఏముంది అత్తగార్ల మీటింగు" అనుకుంది. కాని వాళ్ళ సంభాషణ వినాలనిపించేది. ఒకనాడు కాంతం పిన్నత్తగారు వచ్చి చెప్తోంది.

"వాళ్లింటికీ వీళ్ళింటికీ వెళ్ళొద్దంటే మానదండీ. మొన్నా పొలాన్నుంచి వొచ్చి ఏదని అడిగాడు. అది ఇంట్లోలేదు. ఉన్న చోటికి వెళ్లి లాక్కొచ్చి తిట్టేడు. ఎందుకండీ తనకీ తిరుగుళ్ళు ఇంట్లో కూర్చోక? చదవడం వచ్చుగదా ఏ భారతమో చదవరాదూ. మీ యింట్లో ఎన్ని పుస్తకాలున్నాయి, ఇమ్మంటే ఇవ్వరూ!"

ఈ వార్తమీద జరిగిన వ్యాఖ్యానాలు తాను మరి వినలేదు. కాని కాంతంమీద తన ఆలోచనలు ఎక్కువైనాయి. అంతకంటె ఆశ్చర్యమైనది వీళ్ళిలా బహిరంగంగా తర్జన భర్జనలు చెయ్యడం! ఈ పల్లెటూళ్ళలో ఏమీ రహస్యాలున్నట్టు కన్పించవు! తమ కుటుంబానికీ వీళ్ళ కుటుంబానికీ తరతరాల్నుంచి మనసు లెంతగానో కల్సినాయని తెలిసినా అది ఇలాంటి రహస్యాలు కూడా దాచుకోకుండానా అని! పట్నవాసపు వాళ్లలాగ వీళ్ళకి పెద్ద ఇళ్లలో జరిగే విశేషాల్ని చెప్పుకుని రహస్యంగా ఇతరులకి చెప్పి, మనసులోనే '*Scandals enjoy*' చెయ్యడం చేతకాదు.

ఒకనాడు కాంతం అత్తగారు వచ్చి చెప్తోంది.

"మా కాంతం చిత్రమైన మనిషండీ. అంతా తన బాగే. తన వస్తువు లెవరూ ముట్టుకోకూడదంటుంది. ఇంక మా రెండో అమ్మాయి ఉంది. మా పెద్దకోడలు దగ్గర దాని పిల్ల తాగినా ఇంకొకరికి సరిపోయే పాలుంటాయి. అవి తన పిల్లాడికి పాలు తక్కువగదా ఎందుకివ్వకూడదు అని ఏడుపు దానికి. ఇలాంటి కుచోద్యాలు నాకు నచ్చవు సుమండీ."

ఈవిడ కొంచెం విశాలహృదయంకల అత్తగారు కాబోలు ననిపించింది. కాంతంతో మాట్లాడాలని వసంతకి కోర్కె కూడా ఎక్కువైంది.

"ఏమిటో కబుర్లు చెప్తావు. కోడల్ని ఒకసారి పంపించవు. నువ్వు వచ్చేటప్పుడు తీసుకురాకూడదూ? అది వస్తే నేరాలు చెప్పేందుకు వీలుకాదుగా" అంది నవ్వుతూ వసంత.

"అదుగో చూశారు. అమ్మాయిగారు కోడళ్ళపార్టీ అన్నమాట. నా కలాంటివి లేవండోయి. మీతో కలిస్తే అది కొంచెం

> భార్య: నేనే విషయం చెప్పినా మీరు యీ చెవితో విని, ఆ చెవితో వదిలేస్తారు. నేనెట్లా చచ్చేదీ?"
>
> భర్త: "నిజమే, కావచ్చు కానీ, నేను ఏది చెప్పినా, నీకు రెండు చెవుల్లోనుంచే కాక, నోట్లోనుంచి కూడా బయటికి వచ్చేస్తుంది కదా! నేను మాత్రం ఏం చావను?"

బాగుపడుతుంది" అంది నవ్వుతూనే కాంతం అత్తగారు.

మర్నాడునుంచీ కాంతం రావడం ప్రారంభించింది. పూర్తిపేరు సూర్యకాంతం. చాలా చక్కటిపిల్ల. తెలివైనకళ్లు. చాలా అందమైన ముఖం. ఎఱ్ఱగా సన్నగా బక్కపలుచగా ఉంటుంది శరీరం. అలంకారం చేసుకోకకాని చేసుకుంటే కాలేజిగరల్ లాగ ఉండి మగవాళ్లందరికళ్లూ దానిమీదే కేంద్రీకరించుకోగలదు.

"నీకు చదవడం రాయడం వచ్చుటగా" అని అడిగింది వసంత - వచ్చును అంది కాంతం.

"మరి మీ ఆయనకు ఉత్తరాలు రాసేదానివా?"

"నా మొహం. అవి చదివించుకోడాని కెవరిదగ్గరో పట్టుకెళ్ళకపోతేను! మీలా చదువా ఏమన్నానా?"

"మీ ఆయన్ని సెంట్లూ తలనూనెలూ తెమ్మని పీక్కుతింటావట. చదువే రానివాడు ఇవన్నీ ఎలా చేస్తాడని." అన్నది వసంత. ఇది ఆమెమీది నేరంలా కాకుండా మీ అత్తగారు ఇలా ప్రాపగండా చేస్తోందిలే అన్న ధోరణిలోనూ, అత్తగార్ని వెక్కిరించినట్లూను. కాని ఆవ్యంగ్యం కాంతానికి అర్థం అవుతుందా అని భయపడింది.

"బోధపడిందిలెండి పరిహాసం. అత్తగార్లు అలా అనక ఏమంటారు. మీరు చెప్పండి ఆడదైపుట్టిక అలాంటి కోరికలు ఉండడం మహా పాపమా?"

వసంత ఈ సూటి ప్రశ్నకీ ఆ ధైర్యానికీ విస్తుపోయింది. తెలివైనదే అనుకుంది. టేబిలుమీద ఫ్రేములో పెట్టిఉన్న వసంత సుందరం ఉన్న ఫొటోను ఇష్టంగా చూస్తూ కాంతం "ఏమండీ వసంతలక్ష్మి అంటే ఏమిటండీ" అంది.

"నా పేరు అది."

"అవునండీ. దానికేం అర్థం లేదూ. అదీ నే నడిగేది."

"చైత్రవైశాఖ మాసాలు వసంతఋతువు. అప్పుడు ప్రకృతి అంతా పూలతో, పళ్లతో పచ్చగా ఆనందంగా ఉంటుంది. ఆ అందాన్ని లక్ష్మిగా పోల్చి వసంతలక్ష్మి అంటారు. వసంతఋతు శోభ అన్నమాట.

"ఏమండీ మీ ఆయన చెప్పారా మీకీ అర్థం ?"

వసంత సిగ్గుపడింది, అవును ఆయనే రాశారు ఒక ఉత్తరంలో. తనకీ తెల్సు కాని ఆయన కూడా రాశారు. అదంతా చూసినట్లు అడిగింది ఈపిల్ల. అందుకే వసంత ముఖంలో సిగ్గుదొంతరలు. చివరికి అది కూడా ధ్వనించింది ఆ పిల్ల.

"మా ఆయన కలాంటివేం తెలియవు లెండి."

అమ్మయ్యో! ఈపిల్ల! పల్లెటూరిది అనుకుంది తను. ఎంత చాకచక్యం ఉంది!

"ఎంతవరకూ చదివావు కాంతం ?"

"తెలుగైతే ఎంత పుస్తకమైనా చదివెయ్యగలను. మీయింట్లో నవలలూ కథలూ పత్రికలూ ఈ ఆరునెలలనుంచీ చదువుతోనే వున్నాను. మీవారు ఎప్పుడు పుస్తకం కోసం పంపినా లేదనేవారు కాదు."

ఆ తర్వాత వాళ్ళ సంభాషణ వాళ్ళు తెచ్చుకున్న సారె; వసంత తెచ్చుకున్న కొత్తఫాషను పందిరి మంచాలు రెండూ, [illegible]పులూ, టేబులుమీద ఫోటో వీనిమీద జరిగింది. అందులో సుందరం కుర్చీలో కూర్చుండగా వసంత కుర్చీ చేతిమీద కూర్చుని అతని మెడమీద చెయ్యివేసుకున్నది-ఆపిల్ల వెళ్లిపోయేదాకా ఆ ఫొటో నే చూస్తూ కూచుంది. ఆఖరికి "పందిరి మంచాలు రెండు చేయించుకోడం ఫాషనాండి" అని అడిగింది అమాయికంగా. ఆ ప్రశ్న "ఫోటోలు అలా తీయించుకోడం మంచాలు మాత్రం వేరు" అన్నట్లు వసంతకి అనిపించింది.

## 3

వీధి అరుగుమీద భూములు కౌలుకి అడగడానికి వచ్చిన రైతులతో మాట్లాడుతున్నాడు సుందరం. భూముల అమరకం రోజులు - సుందరానికి 20 ఎకరాల భూమి ఉంది. కాని స్వంత వ్యవసాయం లేదు. భూమి ఉంది కాని మొదటినుంచీ అప్పులెక్కువే. తన తండ్రికాలంలో వ్యవసాయం వుండేదట. తను చిన్నప్పటినుంచి చదువునే నమ్ముకున్నవాడు కావడం వల్ల ను పెట్టలేదు. ఆ రోజుల్లో ఎదుటింటి కాంతం మామగారు కాస్త డబ్బు కలిగి ఉండి అతను చనిపోయేదాకా అప్పకావాలంటే ఇస్తూండేవాడు - ఇప్పటికీ వాళ్లకి సుందరం బాకీ ఉన్నాడు. యుద్ధం వచ్చి ధరలు పెరగబట్టి మిగతా అప్పులన్నీ తీర్చుకోగల్గాడు - కాంతం మామగారు చనిపోయే ముందు తనవద్ద నాల్గువేలు నిలవ ఉన్నది కూడా ఇతని చేతికిచ్చి చెప్పాడు.

బాబూ - సుందరం బాబూ. నేనింక బతికినన్నాళ్ళు బతకను. నా పెద్దకొడుకు సంగతి నీకు తెల్సుగదా. నాకళ్ళెదటే నే పంచియిచ్చిన భూమి తగలబెట్టేశాడు. వాడిపిల్లలు ఎదిగి వొస్తున్నారు. కొడుకులాంటివాడవు కాబట్టి నీకిస్తున్నా ఈ నాల్గువేలూ - ఇదీ నువ్వివ్వలిసిందీ కలిపి - మాకుటుంబాన్ని కనిపెట్టి సాయం చెయ్యాలి. మీ బాబుకీ నాకూ ఒకటే ప్రాణం. నువ్వు ఆ విశ్వాసం ఉంచి మావాళ్లకి నిర్వాకం చెయ్యాలి "ఇవి చేతులు కావు"

"ఎంతమాట తాతా. నామీద భారంవేసి నిశ్చింతగావుండు" అన్నాడు.

"మా రెండోవాడిమీదకూడా నాకు నమ్మకంపోయింది. డబ్బు తగలెయ్యడం బట్టేను. పెళ్ళోకటి కావాల. మేనరికం ఉందనుకో అయినా కావాలగదా. ఆపైన ఇంకోపిల్లకి పెళ్లికావాలి—మా రెండో పిల్ల మొగుడితో కలిసి వచ్చి ఇక్కడే వుంటోంది. నాతర్వాత ఈళ్ళలో ఎంపోట్లాటలు వస్తాయో - ఈ డబ్బుదాస్తావనీ; నువ్వు మమ్మల్ని చేసుకోనిచ్చే పొలం చేసుకోనిస్తాననీ మాటిస్తేగాని నేపోదల్సు". అన్నాడు.

ఆ మాటలు తల్చుకుంటేను వీళ్ళ సంసారం చూస్తేనూ సుందరానికి అతనుతల్చినంతా అయిందనిపిస్తుంది. ఆ రెండోవాడే కాంతం మొగుడు వెంకటరత్నం. చదువులేక చెడు సహవాసాలకి అలవాటుపడ్డాడు-తాగుడుకీ, కోడిపందేలకీ. కాని మంచి వ్యవసాయం చేస్తాడు. ఆ విశ్వాసంతో తాత చనిపోయాక సుందరం ఈరెండేళ్లనుంచీ వాళ్లని కనిపెట్టి చూస్తోవచ్చాడు.

"మానాయన నీకు డబ్బిచ్చిపోయాడటగా" అంటుండేవాడు వెంకటరత్నం. సుందరంనవ్వి "అవునే. దానికేం ఎక్కడికీ పోదు. కాని వొళ్ళువొంగి పనిచేసుకు బాగుపడు" అనేవాడు. తనెలాగూ వుద్యోగాలమీద పోవాలి కనక వీణ్ణి అండగా పెట్టుకుంటే పొలంపుట్రా చూసి పెడతాడని ఆశవుండేది సుందరానికి. కాని ఆ ఆశ ఎదిగిరానివ్వడంలేదు వీడు.

"నాపద్ధతి మీకు తెల్సు - నేను సాధారణంగా రైతుల్ని భూముల్లోంచి తప్పుకోమనను. ఒక్కోయేడు ఇవ్వలేకపోతారు అయితే మాత్రం కౌలూ చెయ్యీ కూడదీసుకుని ఇచ్చుకోరా - మక్తారేట్లు హెచ్చు లేదు - కిందటేడులాగే యివ్వండి మీర[illegible] తాను. కాని వెంకటరత్నాన్ని చూ[illegible] ఆ నమ్మకంపోయింది నాకు - పొలంలోంచి తప్పుకోమన్నాను. అదితీసుకో దానికెవరూ అంగరారేమోయ్" అన్నాడు సుందరం.

"అది వాడి స్వంతం కదండీ, మీరు అమ్మేస్తారని చెప్తున్నాడు" అన్నారంతా. సుందరానికి వొళ్ళు మండింది - వివరాలు కనుక్కుంటే - సుందరం తనకి చాలాబాకీ ఉన్నాడనీ ఇంకా అప్పులున్నందువల్ల ఇది తీర్చలేడనీ, పరిహారంగా ఆ భూమి తనకి వదిలేసినట్లే అనీ వెంకటరత్నం అందరితోటీ చెప్తున్నాడట - వాళ్లందర్నీ పంపించివేసి సుందరం కరణంగారింటికి పరుగెత్తాడు. "వాడిడబ్బు తక్షణం పారేస్తాను. కనుక్కోండి" అంటూ.

ఆయన వాడికి కబురంపి అలా చెప్పినందుకు కూకలేసి ఫలానారోజున ఆసామ్మిలో నీ వాటాఎంతో అడిగి నీకిచ్చేస్తాడు అని చెప్పి పంపించాడు - ఆభూమి వదిలెయ్యమని గట్టిగా చెప్పారు.

ఆ సాయంత్రం వసంత శుభ్రంగా నీళ్లు పోసుకుని మంచి చీరకట్టుకుని డాబామీదికి చల్లగాలికి వెళ్లింది. కింద వసారాలో కాంతం అత్తగారిగొంతుక కన్పించింది. ఎదుటింటి కాంతం గారి పెరటివసారాలో కాంతం కన్పించింది.

ఆ గొంతుక అంటోంది. "మీ మనవడితో చెబుదురూ. ఆ డబ్బు ఇవ్వవద్దనీ. ఇస్తే క్షణంలో తగలేస్తాడు..."

"నాకు తెలియవు. ఆ మొగాళ్ళ గొడవలు—"

"పోనీ లెండి నేనే బతిమాలతాను" ఏమిటోనండి దిక్కుమాలిన సంసారం. మా రెండోపిల్ల ఇక్కడ ఉందని వీడేడుస్తాడు. మా కాంతానికి దానికీ ఒక్కనిముషం పడదు కదా. కాంతం తెచ్చుకున్న పౌడరు దీని కెందుకు చెప్పండి - అది అన్నదంటే అన్నది అనడం. కాని—" ఆ తర్వాత గొంతుక నొక్కుకుని ఏదో చెప్పింది.

## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

# ★ కాంతాసమ్మితం ★

కాంతాన్ని రమ్మని సైగచేసి వసంత కిందికి వెళ్లింది. "చూశావా. నే వస్తున్నానని గొంతుక తగ్గించేసుకున్నావు" అంది నవ్వుతో.

"లేదండమ్మాయిగారూ. కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుందిట. మొన్న ఉంగరం పోయిందాండి. అనేక విధాల అనుకుని ఆఖరికి ఒంటెత్తుగావుంటుంది కనక ఆ పరాయి పిల్ల కాంతంమీదకి తోశాం-మా వెంకటరత్నం ఇంట్లో వున్న వాళ్ల పెట్టెలన్నీ వెతికిస్తే మా రెండోదాని పెట్లో ఉంది. ఇంట్లో పీనుగులే దొంగలైతే ఎలాగండీ చావడం అంది"

ఇంతలోకే కాంతం వచ్చింది. పుస్తకం తిరిగి యిచ్చేసేది పట్టుకుని. వసంత ఆమెను తనగదిలోకి తీసుకెళ్లింది.

"విన్నారుగదా ఇప్పుడే. ఇలాంటి చోట ఎలావుండ బుద్ధి అవుతుందీ—లేచిపోతే బావుణ్ను ఎక్కడికేనా అనిపిస్తుంటే"

"గట్టిగా అనకు కాపరం వేరెట్టించిందంటారు."

ఏమనుకున్నా సరే. ఏమిటండీ ఈ బతుకు. ఇక మావారు! ఏరికోరి చేసుకున్నారట నన్ను అందుకే ఇంత ప్రేమ! నేను పౌడర్లు తెమ్మంటానని ఊరంతా చాటతారుగాని తను తగలేశేదానికి లెఖ్ఖ లేదు! 'మీరదృష్టవంతులండీ. మీరంటే ఎంత ప్రేమో మీ ఆయనకి."

ఆమాటే కాంతం ఇవేళంటే - వసంత "హామ్యో! బతుకు!" అంటుంది. ఆవేళ తన ఆదర్శప్రేమని ఆమె పొగిడితే బావుండేది.

"నీకు సందుదొరికితే చాలు పొగడుతావు నువ్వు! మీకు మేము డబ్బు ఇవ్వాలట విన్నావా?"

"అదే అడగడానికి వచ్చాను. ఎలాగేనా ఆయనచేతిలో పడనివ్వద్దని చెప్పండీ. మీ మాటకాదనరు. అసలు మీకంటె డబ్బుండేదట మామగారి కాలంలో అంతా పోయింది. ముఖ్యంగా మావాటాకి అదే ఆధారం. అదీ పోతే ఏముంది ఇంక?"

వసంతకే దూరదృష్టి ఆశ్చర్యం గొల్పింది. కాని తను మధ్యాహ్నమే చెప్పింది.

"మనకెందుకీ బాధ్యత, లక్ష్మి పోనిద్దూ. వదిలినదల్లా మంచిమాట" అన్నాడు. అదే అంది.

"అవును లెండి ఎంతమంచి వారండీ మీ ఆయన - పత్రంముక్కేనా లేకుండా మాటమాత్రం ఆధారంగా డబ్బు తిరిగియిస్తున్నారు వడ్డీతో సహా - అపూర్వ కాలపు ప్రేమలుండబట్టి. ఎవరిస్తారీ రోజుల్లో. మళ్ళీ చెప్పి చూడండి. ఆ తర్వాత మా అదృష్టం...ఆ ఫొటోలో మీ దంపతుల ప్రేమంతా ఉట్టిపడుతోందండీ."

మర్నాడు మధ్యాహ్నం కాంతం అత్తగారూ, కాంతం వచ్చారు. సుందరాన్ని ఆ డబ్బు ఇవ్వవద్దని అత్తగారు ముందు ప్రార్థించింది. కాని అతను నా కెందుకమ్మ ఈబెడద అన్నాడు. తలుపుచాటున ఉన్న కాంతం అంది.

"మాకు అంటే, మావాటాకి వచ్చేవి ఆ కాస్త డబ్బూ తప్ప ఇక చెప్పుకోదగ్గ ఆస్థి లేదని మీకు తెలుసు—మా కుటుంబ పరిస్థితులూ మీకు తెలుసు - మిగతా డబ్బు అంతా మా బావగారి పిల్లలకోసం; మా పెళ్లి కాని ఆ పడుచుకోసం దాచవే దాస్తున్నారు - ఒక్క మేమంటేనే మీకు అభిమానం లేనట్లుంది. ఇది మర్నాడు మాయమై పోతుంది. ఆతర్వాత మా గతి ఏం కావాలి. కొంచెం దయతో ఆలోచించండి."

గుమ్మం దగ్గర తలుపుచాటున నిలబడి కాంతం ఈ మాటలు వప్పగించేసరికి సుందరం బిత్తరపోయాడు - ఆయినింటి కోడలు అలా వచ్చి అడుగుతే కాదనలేదు-

ఆ వేళే కరణంగారి సాయంతో ఆ డబ్బుకి ప్రామిసరీనోటు రాసి ఇవ్వడానికి నిశ్చయించాడు. "తాడూ బొంగరం లేని కబురంటూ అసలు పత్రంగా రాయించుకున్నావు. నీ బాకీ ఇంక భద్రం అన్నమాట. సంతోషించు" అని కరణంగారు నచ్చచెప్పినమీదట వెంకటరత్నం నసుగుతూనే 'ఊఁ' అన్నాడు. పొలం కూడా కవులుకిచ్చే షరతుమీద.

జరిగినదానికంతా మహాశ్చర్యపోయింది వసంత! కాంతం అంటే ఎందుకో మొట్టమొదటిసారి కొంచెం భయపడింది. తను ఆయనచేత చేయించలేని పని అది చేయించింది!!

## 4

తాళం తాళంలా ఉండగా కాంతంగారి గాదెలో తిండికి పెట్టుకున్న వొడ్లు అయిదు బస్తాలు మాయమై పోయాయి – బహు తక్కువ ఉన్నమూలాన అనవాలైనా తెల్సింది పోయినట్లు.

వాళ్ళ కుటుంబం అంతా గగ్గోలు అయింది. అయిదారు రోజులు పోయాక కాంతం వసంతతో కబుర్లు చెప్పడానికి వచ్చింది.

"పట్నాల్లో ఊరికే చదువూ, పనులూ నేర్పే స్కూళ్ళుంటాయటకదండీ" అంది కాంతం.

ఉంటాయి కాని బహుతక్కువనీ; ఏ ఆధారం లేని బీదలకి అందులో తక్కువ మందికి మాత్రం అవకాశం ఉంటుందనీ వసంత చెప్పింది. వసంతా, కాంతం చాలా స్నేహితులయ్యారు. మనసులు కలిసి రహస్యాలు చెప్పుకున్నారు - వసంత తనకి సుందరం తీసిన ఫొటోలు, ఇతరులు చూడకూడనివి కూడా చూపించింది కాంతానికి.

"మీరెంత బావుంటారండీ ఈఫొటోల్లో నిజంగా సినిమాస్టారుల్లా వున్నారు. మీరు బలే అదృష్టవంతులండీ" అన్నది కాంతం.

"నువ్వుమాత్రం బావుండవూ? నాకంటె బావుంటావు- దానికేంగాని మీ అత్తగారు వేర కాపరం పెట్టిస్తుందట నీచేత."

"సుఖపడతాం. నేనే కొంచెం కొంచెం గొడవ చేశానులెండి అందుకు."

"ఏం."

"చెప్పమంటారా. మొన్న వొడ్లు ఎలా పోయాయని మీ ఉద్దేశం మా ఆయన వాటిని సద్వినియోగం చేశారు. ఇది మా అత్తగారు ఇంకా మాయింట్లో ఎందుకు ప్రచారం చెయ్యలేదో! నిజంగా తెలియదండీ మీకు."

ఇదేదో వసంతకీ విచిత్రంగానే వుంది.

"తోటకూర కాడల సేజీ దాటిపోయింది మావారి పని - పెళ్లి కావల్సిన పిల్ల ఉండా ఇంకా వాళ్ళని పాడు చెయ్యడం ఎందుకు? మావైతే తగువు లేదు. కాని అంతా అలా అనుకోరులెండి."

"కాని మీరు చెన్నపట్నం వెడతారుట కదండీ ఉద్యోగానికి. నాకూ చూడాలని ఉందండీ. మరిచిపోతారేమో అసలు నన్ను. అక్కడ పెద్ద పెద్ద భవంతుల్లూ, రోడ్లూ ఉంటాయేమండీ?"

"నేను మాత్రం చూశానా నీవు చెప్పేటందుకు" అంటూ వసంత నవ్వింది ఆ ప్రశ్నకి.

"మీరు నవ్వితే ఎంత బావుంటారండీ. అందుకే మీవారి కంత ప్రేమ."

వారం రోజుల్లో - ఒక మంచి రోజున కాంతంచేత వేరే వంట పెట్టించింది వాళ్ళత్తగారు. ఇంట్లో ఒకవైపు వాళ్ళకిచ్చి. ఆవాటాలో వట్టివాకిట్లోనుంచుంటే వసంతగారి డాబా ఎదురు—

ఒకనాడు పుచ్చపువ్వులా వెన్నెల కాస్తుండగా, వసంత డాబా చివరికి వెళ్లి కాంతంగారి వాటావైపు చూసింది - వేసవి కావడంవల్ల పడకలు డాబామీదే - రాత్రి పొద్దుపోయేదాకా కబుర్లు చెప్పుకున్నారు. ఆ వెన్నెట్లో నైట్ క్వీన్ చెట్టుదగ్గర నిల్చుని

తమ మాటలు వింటోంది కాంతం! తను చూస్తుండగానే వెంకటరత్నం ఇంట్లోంచి వచ్చి ఆమెని తిట్టుతో గబగబా లాక్కుపోయాడు.

"నీకు ఆడిమీద కన్ను పడింది టే లంజా" అంటూ.

వసంత భయపడింది అది నిజమా— విషా! కాని ఆ జెన్నెల్లో అలానుంచుంటే ఎంత బావుందో! తనకంటె బావుంటుంది అంటారందరూ - అది నిజమే - ఆ భర్తకి ఆ అందాన్ని అనుభవించడం తెలిస్తేగదూ!

ఈ సంగతి సుందరంతో చెప్పలేదు వసంత.

తన ఆటలు సాగడానికి వేరే పెట్టించింది అన్న వాళ్ళ నోళ్లు కట్టడిపోయాయి కాని కాంతం ఈమధ్య వసంతదగ్గరికి రావడం మానేసింది. మాట్లాడుకోవాలంటే డాబా ఎక్కి పల్కరించాలి పది రోజుల తర్వాత వసంత పల్కరించింది

"ఏం రావడం మానేశావు?"

"అయ్యో! మీకింకా తెలియలా! నేను తిరిగి చెడిపోతున్నానని తెలియలా? అంగుకూ."

"నేను నిజంగా అడుగుతున్నా. మన స్నేహం జ్ఞాపకం పెట్టుకు చెప్పు కాంతం. వేరు కాపరం నీకేం లాభం?"

కాంతం నవ్వింది. మల్లెలు విచ్చినట్లు నవ్వుతుంది కాంతం.

"మేం పూర్వంకంటె స్వేచ్ఛగా పోట్లాడుకుందుకి వీలు. అదీ లాభం మా అత్తగారు చెప్పలేదూ మా యిద్దరి మధ్యా దెబ్బలాట లెక్కువైనాయనీ, తిండి సరిగా తినం అనీ ."

కాంతం ధోరణి మాస్తే వసంతకి వివరాలు అడిగేందుకు జంకు పుట్టింది - తన కావేళ కల్గిన అనుమానమే కారణం బహుశా కాంతాన్ని కల్సుకోలేదు మళ్లీ. వేసవి గడచిపోయింది. సుందరం మద్రాసు కాపరం పెట్టాడు మద్రాసు ప్రయాణమయ్యేనాడు కాంతాన్ని పిల్చి చెప్పింది వసంత.

"నన్ను మరిచిపోకండీ - నేనూ మీతో వచ్చేస్తే ఎంత బావుణ్ను" అంది కాంతం.

ఆనాడే కాంతం కూడా ఊళ్ళోంచి లేచిపోయిందనీ వసంతకీ సుందరానికీ ఊళ్ళో వాళ్లెవరో రాస్తే తెల్సింది. చాలా రోజులు సుందరంతో నే పోయిందని పుకారు కూడా పాక్కిందట. కాని వెంటనే ఉత్తరం రాశాడు సుందరం తనకేం తెలియదనీ ఊళ్ళో ప్రకటించమనీ కరణంగారికి.

నాటికి నేడు కాంతం మళ్ళీ మద్రాసులో వసంతదగ్గరికి వచ్చింది. ఆమె చాలా బాధలు పడిందని వాలకమే చెప్తోంది - ఆమె అసలు ఎందుకు లేచిపోయిందో - విశేషించి ఇప్పుడు తన స్థితిని చూసి ఆమె ఏమనుకుంటుందో! ఆయన వద్దన్నారని కాంతాన్ని ఏం అడగలేదు ఆమె జీవితం వివరాలు. రేపు అడగాలి అనుకుంటూనే వసంత నిద్రపోయింది ఆ రాత్రికి.

## 5

మరునాడు కాంతాన్ని ప్రశ్నించింది వసంత. "నీ కాయన ఎలా తటస్థపడ్డారని కథంతా కాంతం చెప్పింది

"కాని ఆయన నన్ను రక్షించారు నేను ఆయన్నీ రక్షించా నండోయి" అంది కాంతం.

"ఎలాగ"

"ఎలాగేమిటి ఆయన చెప్పవలసిన సాక్ష్యం నే చెప్తున్నాను. ఆయన కన్పించకపోతే నే చెప్పేదాన్ని కాదు - ఇందువల్ల ఆయన గౌరవమూ చెడదు.

ఆమె నికృష్టజీవితం అంతా తెలివిగా తెల్సుకుంది వసంత ఆమెలో చేసినపనికి ఏ కోశానా పశ్చాత్తాపం లేదనీ తెల్సుకుంది ఈమెని ఏం చెయ్యడం అన్నది తాము పరిష్కరించాల్సిన సమస్య తన వూరు తిరిగిపోనని చెప్పేసింది కాంతం. కాంతానికి తన భర్తమీద మనసుందని అనుమానం - ఈమెను త్వరలో ఏదో పని చూపి పంపిజెయ్యకపోతే తనకే ముప్పు. క్రమక్రమంగా కాంతం కోలుకొని ఆమె పూర్వపు అందం రాసాగింది. వసంతకానీ సుందరంకానీ ఆమెకు ఏలోటూ రానివ్వలేదు ఆమె రోజురోజూ అందంగా తయారౌతున్న వసంతకి భయం లేకపోడానికి కారణం సుందరం ఆమెతో ఎప్పుడూ మాట్లాడడు కనుక.

కాంతం ఒకనాడు ఒంటరిగా కూర్చుని చాలా మడతలుపడిన పాతకాగితం రహస్యంగా చదువుతోంది వసంత రాగానే అది దాచుకుంది. కాని వసంత వదిలిపెట్టలేదు.

"సరే మీఉత్తరం నేనెందుకు దాచాలి. చూసుకోండి" అంటూ కాంతం ఇచ్చేసింది.

అది తన భర్త ఏడాదిక్రితం తనకు సహాం సహాం రాసిన ఉత్తరం!! వసంత లక్ష్మి నవవసంతంలా నా జీవితంలో అడుగుపెట్టి అర్థవంతం చేసిందనీ వసంత నిర్ఘాంతపోయింది. ఎలా వచ్చిందని అడిగింది

"నన్ను నమ్మతారా? నాకు చదువుకుందు కిచ్చే పుస్తకంలో వచ్చేసింది నేనది బావుండి దాచుకున్నాను. తిరిగి యివ్వలేదు ఆయనకి. ఎక్కడో పారేశాననుకుని మళ్ళీ రాసిఉంటారు ఆయన మీకు. అది చూసే ఆయన మిమ్మల్నెంతగా ప్రేమిస్తారో అనుకున్నాను"

"ఆఁ. ప్రేమ" అనేసిందివసంత.

కాంతానికి ఈ దీర్ఘం అర్థంకాక అలా చూస్తూ నిలబడింది.

తాను యిల్లువదలడానికి కారణం ఎన్ని మాట్లడిగినా మాట్లాడేది కాదు కాంతం - వసంతకూడా తనలోనూ, తమ దాంపత్య సుఖంలోనూ వచ్చిన మార్పుని కాంతం గ్రహించలేదనుకునేంత వెఱ్ఱిది కాదు. కాని కాంతం ఒక్క మాటకూడా ఆ విషయమై మాట్లాడలేదు అడగలేదు తన కీమధ్య మాటిమాటికీ ఏడ్పు వస్తోంది - తనలో ఏదో అసంతృప్తి హెచ్చైపోతోంది తన బాధిత హృదయాన్ని శాంతపరిచే భర్త కాకపోయాడు తన భర్త - ఆపైన తనకు తీరని కోరిక లున్నాయి - పలుకుబడి, డబ్బున్న వాళ్ళతో స్నేహం; ధనం, చీరలు నగలు; సొసైటీలైఫ్ - ఇవేమీ ఇతను వెయ్యి జన్మ

(52-వ పేజీ చూడండి)

వేటకోసం అడవిలో మకాం వేసిన ఆఫీసరుగారి గడియారం అకస్మాత్తుగా ఆగిపోయింది ఆయన నౌకరునొకణ్ణి పిలిచి, వేగం పట్టణానికి పోయి సరైన టైము కనుక్కొని రమ్మన్నాడు.

వాకిట్లోదాకా వెళ్ళిన నౌకరు వెనక్కి తిరిగివచ్చి, బుర్ర గోక్కుంటూ 'ఆడ టైము చూత్తా ననుకోండీ ఈడకి ఎట్టా తీసుకురానా అని!" అంటూ నసిగాడు. ఆఫీసరుగారికి వొళ్లు మండిపోయింది.

"ఏడిసినట్లుంది. వెధవ తెలివి తేటలు. అక్కడెవరినైనా అడిగి టైం ఎంతైందీ చిన్న కాగితం ముక్కమీద రాయించుకరా? పో!" అన్నాడు.

# ★ కాంతాసమ్మితం ★

(11-పేజీ తరువాయి)

లేత్తినా తనకి సమకూర్చలేదు-అవి రోజూ రోజూ అవసరం అయిపోతున్నాయి తనకి.. ఆఖరికి ఒకనాడు - తనలో ఇముడ్చుకోలేక - కాంతం ముందే ఏడ్చేసింది.

"నాకేం తెలియడంలేదు కాంతం ఈ అశాంతి. నాకీ జీవితం ఏం బాగులేదు" అంటూ.

* * *

తన స్నేహితు లెవరో ఫిల్ముతీస్తూ కాంతాన్ని అందులో ఒక ముఖ్యమైన పాత్రకి నటించనిమ్మని అడిగేరని సుందరం తెచ్చిన వార్త వసంతకి అబ్బురంగా తోచింది. కాంతం ఎంత అదృష్టవంతురాలు. నటి కాబోతున్నది. తన ఆశయాలకి రూపం, అందానికి వినియోగం, పలుకుబడి, ధనం, అంతకన్న ఏం సుఖాలు కావాలి. తన బతుకు చూసుకుంటే!! కాని తన బతుకు చూసికదా ఒకప్పుడు కాంతం ఉవ్విళ్ళూరేది - కాంతానికి పట్టబోయే యోగం చూస్తే తనకి ఈర్ష్య కూడా కల్గుతోంది. అసలు తాను పెళ్లి చేసుకోడంతప్పు-బండి బాటవంటి గాడిలో పడి తన జీవితాన్ని కూడా అలవాటు ప్రకారం గెంటివేస్తోంది - ఇది కాదు తన స్వప్నం. తనకీ జీవితంమీద రోజురోజూ విరక్తి కల్గుతోంది. కాంతం ఇంట్లోంచి వెళ్ళిపోతుందంటే కొంచెం ఉపశాంతిగానే ఉంది. ఈమధ్య తమలో కలతలు; భేదాలు కాంతం చెవినిపడ్డం ఇష్టంలేదు తనకి. మొన్న దుఃఖం ఆపుకోలేక తన అసంతృప్తి వెళ్ళగక్కుకుని కాంతం దగ్గర ఏడ్చినందుకే చిన్నతనంగా వుంది - కాని కాంతం ఆ వూళ్లో అంత అసంతృప్తినీ ఎలా తనలో దాచుకొనేదో!!

"నా పుట్టింటికి పోయివస్తా"నంది కాంతంతో. ఆమాటకి నా మొగుణ్ణి వదిలేస్తానన్నంత కంగారుపడిపోయింది కాంతం - నిజానికి తనకి అలాగే ఉంది - కాని ఒద్దుగాక వద్దని కాంతం. కాని తను విన తలచుకోలేదు. సుందరం వద్దనడు అది ఎలాగా తెల్సు.

పర్యవసానంగా వసంత పుట్టింటికి బయలుదేరి వెళ్ళింది.

## 6

ఏడాది కావచ్చింది వసంత పుట్టింటికి వచ్చి. సుందరం ఉత్తరం రాయలేదు. తనూ వెళ్ళలేదు. కాని బ్రతుకిక్కడా దుర్భరంగానే ఉంది. ఏం బావుకుందామని వచ్చినట్టు? ఇక్కడ ఇంకోరకమైన అశాంతి. ఆ కాంతం! అసలే దాని కీయనమీద కన్ను! ఈ ఏడాదిలోనూ ఎన్ని విశేషాలైనా జరిగివుండొచ్చు. తనకి ఆయనమీద మమకారం తను అనుకున్నట్టు పోలేదు. అన్ని కలతలతోనూ అక్కడే బావుండేది. తనకి నెలనెలా జీతంలాగ 400 రు. పంపడం బాగానే వుంది ఆయన. ఇక్కడివాళ్ళంతా పోట్లాటవల్ల విడివిడిగా ఉన్నారనుకోడం మానేశారు. తను సుఖం లేదన్నానని రాణీగారివలె బతకమని తనకి పంపడం అది అని వాళ్ళకేం తెల్సు? తనకి పుట్టింట్లో ఉండ బుద్ధికావడం లేదు. రాక రాక తనకో ఉత్తరం వచ్చింది ఓనాడు. చింపి చూస్తే అది కాంతం రాసింది.

లక్ష్మీదేవిగారూ,

నా ఉత్తరానికి ఆశ్చర్యపోయివుంటారు. నా స్వతంత్రానికి మన్నించండి. ఈ ఉత్తరం మీవారి పూర్వపు ఉత్తరాలంత కమ్మగా ఉండదు. కాని కారంగా ఉండనుకోకపోతే అంతే చాలు.

మా పిక్చరు మానేవుంటారు. అందులో నా వేషం కథానాయకి కాకపోయినా ముఖ్యమైనదే. దానితో నాకు సిరీ, కీర్తీ ఎత్తుకున్నాయి. వందిమాగధులూ ఎక్కువైనారు. ఇదంతా మీ దంపతులు చేసిన సహాయం. కృతజ్ఞురాల్ని.

కాని మీరు ఆలా విడివిడిగా ఉండ్డం నా మనసు కొక శల్యంలా వుంది. మీరెందుకు వెళ్ళిపోయారో నేను విన్నాను. ఆవేళ రాత్రి మీరంతలేనిమాటలు ఆయన్ని అంటారని నే ననుకోలేదు - అంటే మన వూళ్లో మనసులు కల్సిన మిమ్మల్ని చూసిన నేను అనుకోలేదు - మీ రాయనతో అన్ని కష్టాలే పడుతున్నాననీ, మీ కోర్కెలన్నీ చంపుకున్నాననీ, ధనం పలుకుబడీ లేని బతుకుకంటె చావే మేలనీ, అసలెందుకు ఆయనకు మిమ్మల్ని కట్టబెట్టారాఅని ఏడుస్తున్నాననీ ఇంకా ఎన్నో అన్నారు. ఆయన పట్టుదల కూడా నా కాశ్చర్యం వేస్తోంది. మీకు నెలకి నాల్గు వందలు పంపిస్తే మీకా సుఖాలన్నీ ఇస్తున్నాననుకుంటున్నట్లున్నా రాయన!

అమ్మాయిగారూ! అసంతృప్తికీ అశాంతికీ మందు, అంతూ అంటూ లేవు. ఈ విషయాలలో నాకూ మీకూ కించిత్తు సామ్యం ఉంది. నాదీ అసంతృప్తి చెందిన జీవితమే. ఈ జీవితంలో ఇన్ని వేషాలు మార్చిన మీదట ఇప్పు డనుకుంటున్నాను - తృప్తినిమించిన సుఖం లేదని.

ఇన్ని కష్టాలు పడ్డా నా అశాంతిపోయే మార్గం లేనేలేదు - అశాంతి మన మనసులోనే ఉంది. బైటి ప్రపంచంలోలేదు - మీ ఆయన రాసిన ఆ ఉత్తరం; మీ ఆనందమయ జీవితం చూస్తూ నేనేదో అశాంతితో బాధపడేదాన్ని - నా కలాంటి జీవితం లేదని. ఎన్నిసార్లన్నాను మీ రదృష్టవంతులని? ఆపైని మాయింటి పరిస్థితుల్లో నే ఉండలేకపోయాను. సాంప్రదాయిక కట్టుడులలో ఇముడలేని కొన్ని జీవితాలు, బతుకు పొడుగునా తుఫాను రేగుతో ఆ గాలికి పడవలా కొట్టుకుపోయే జీవితాలు ఉంటాయి. అందులో నా దొకటి. కాని నేను అటువంటి అనేక తెరచాపల్లేని పడవల్లా నీటిలో మునిగిపోలేదు మీ దయవల్ల - కాని మిమ్మల్ని చూస్తేనే భయం కల్గుతుంది.

నాకు లేనిసౌఖ్యం లేదిప్పుడు. కాని నే కోరిన ప్రేమించే పురుషుడు ఇంకా రాలేదు. నాకు అశాంతీ తప్పలేదు అన్నాను. కారణం - మా వూళ్ళో ఒక రకం పరిస్థితుల్ని ఎదుర్కోవలసివస్తే ఈ సినిమా రంగంలో అనేక స్వార్థాల్ని, అవినీతినీ; ఒత్తిడినీ ఎదుర్కోడం తప్పలేదు. ఎక్కడో నావంటి హృదయం తప్పితే

ఒకానొక ప్రఖ్యాత దినపత్రిక కార్యాలయానికి దిగువ విధంగా ఒక జాబు వచ్చింది.

"సంపాదక మహాశయా! మీ పత్రికా రాజానికి ఎంతటి శక్తివున్నదో నాకు యిటీవల బాగా నిదర్శనమైంది. బంగారంతో తయారుచేసిన జేబుగడియారం ఒకటి నేను యిటీవల పోగొట్టుకోవటం జరిగింది. ఆగడియారం అంటే నాకెంతో అభిమానం. అందుచేత మీ పత్రికలో ప్రకటన చేయించాను. మరునాటికల్లా, నా బంగారుగడియారం నాకోటు రెండో జేబులో కనుపించింది."

> సంగీతమంటే ఆట్టే తెలియని ఒక పెద్దమనిషి శాస్త్రీయ సంగీతాన్ని గురించి మాట్లాడుతూ యిలా అన్నాడు.
>
> "పాట పాడుతున్నప్పుడు ఎప్పటికప్పుడు ఏదో ఒక శబ్దంవినిపించి, ఇక యిక్కణ్ణుంచీ విన సొంపుగా వుండవచ్చునని పించి, మళ్ళీ అంతలో కర్ణకఠోరంగా తయారు అవుతూ వుంటుంది. అల్లాంటి సంగీతమంతా శాస్త్రీయమైనట్టు సంగీతమని గుర్తించవలసింది."

దీనిని 'సౌఖ్యం' అని అందరూ ఎందుకు అనుకుంటారంటే దీనిలో స్వాతంత్ర్య భావ ఉన్నది - ఒకరు మనల్ని పోషిస్తున్నారు అనే భావంపోయి - స్వతంత్రులం అనే భావం కల్గించేభావం అది-ఇంతకీ నాకీ అశాంతి తప్పలేదు. ఇక్కడ ఒక రకం ఒత్తిడికి దాసులం.

ప్రేమ అప్రయత్నంగా లభించేది. ముగ్ధ మనోహరాలైన హృదయాలు పరస్పరం తొలిసారి ప్రేమించుకోడంతో వారికి కలిగే అనుభూతి వెయ్యి జన్మలెత్తినారాదు.

ఇంతకీ చెప్పవచ్చింది ఏమంటే - మీ 'సంపద మీరు' చేతులారా పాడుచేసుకుంటున్నారు. ఈ విధానంలో నా మీ ఆయనమీద మనసు పడకపోలేదు. నేనన్నీ సిద్ధపడిపోయి వెళ్తున్నాను. కాని ఆయన స్త్రీలంటేనే అసహ్యించుకోడం మొదలు పెట్టారు. ప్రేమించినవారితో కష్టసుఖాలు పంచుకోలేని స్త్రీ అయినారు మీరనిఆయన బాధ అనుకుంటాను. మీరే ఇలా అయితే- ఇంత చరిత్రతో, సినీమాతారనైన నావలపు ప్రతి అసలే నమ్మదగ్గది కాదని ఆయన అభిప్రాయం. నేనంటే కించిత్తూ ఆయన చలించలేదన్నదే నిదర్శనం - మిమ్మల్ని ఆయన ఎంతగా ప్రేమించారో అన్నదానికీ, మీరెంతగా ఆయన హృదయాన్ని శిథిలపరచారో అన్న దానికీ నిదర్శనం.

మీరు తిరిగి ఆలోచించుకోండి. మీకే తెలుస్తుంది. అసంతృప్తి అనే దానికి అర్థం లేదు. మీరు వెంటనే రండి. మీకాపరం దిద్దుకోండి. వచ్చేటప్పుడు నాకు వ్రాయండి. మీ ఆయనకేం రాయవద్దు.

మన స్నేహం కొద్దీ ఇంత మనసు విప్పి మాట్లాడాను - ఆపైని మీయిష్టం.

ఇట్లు,

మీ మిత్రురాలు కాంతం.

కాంతానికిన్ని కబుర్లెలా వచ్చాయని నిర్ఘాంతపోయింది వసంత. తనెలాగా అనుకుంటూనే వుంది ఏవంకన తిరిగి వెళ్లేమా అని. కాంతంకూడా ఉంటే - తమ సమావేశంలోని - అసందర్భం కొంచెం తగ్గించి - కలుపుగోలుగా వుంటుంది. ఆలస్యం చెయ్యలేదు. మర్నాడే కాంతానికి టెలిగ్రాం ఇచ్చి బయలుదేరింది.

మద్రాసులో కాంతం స్టేషన్కి వచ్చింది. ఇదివరకు కంటె అందంగావుంది. సుందరం ఈమెను చూసికూడా చలించలేదా! ఏమో ఆగాలేక వద్దు తనకి.

"అగెగె! ఎలా చిక్కిపోయావో చూశావూ. ఇదంతా అక్కడికెళ్లి ఎక్కువ సుఖం అనుభవించినందువల్లే కాబోలు! నీ అందం అంతా ఎలా పాడైపోయిందో" అని ఎగతాళి చేసింది కాంతం. అహుషారు-విద్యుచ్ఛక్తివంటిది. వసంతని కూడా ఉత్తేజపరచింది. చిరునవ్వేజవాబు.

ఇద్దరూ కారులో సుందరం ఇంటికెళ్ళారు. విడాకుల తర్వాత వసంతని చూసినందుకు సుందరం చాలా సంతోషించాడు. కాని ఈ రాకకి వింతపడ్డాడు. ఆమె రావడం తృప్తిగానే వుంది అతనికి - ఈ రాకకి కారణం అయినా అడగలేదు. పాత కథ జ్ఞాపకంవస్తుందని.

చాలా సేపు సంభాషణలోనూ అందరూ-ఏమీ జరగనట్లే వ్యవహరించారు-ఆఖర్న.

"మళ్లీ అమ్మాయిని కష్టపెట్టకండి సుమా. అలిగి పారిపోతే మళ్ళీ నాలాంటి మధ్యవర్తులను బతిమాలుకోవల్సివస్తుంది మీరు" అని పరిహాసించింది కాంతం. సుందరం నవ్వేడు.

"ఎన్నికబుర్లు నేర్చిందం - అసలు కబుర్ల పోగకాని - ఇప్పుడు మరీను" అని ప్రశ్నార్థకంగా చూసింది వసంత.

"అవును లక్ష్మీ" అన్నాడు తన ప్రేమనంతా ఆ లక్ష్మీ అన్న పిలుపులో ధ్వనింపజేస్తూ.

"సరే ఇద్దరూ ఒకటైపోయారు - ఇక నేం వెళ్ళొచ్చు" అంది కాంతం. అందరూ నవ్వుతున్నారు... ★


రాజూ - పేదా

అనువాదం:

నండూరి రామమోహనరావు

వెల రూ 2-0-0

పోస్టుఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్రగ్రంథమాల-మద్రాసు-1.



కేశముల సౌందర్యాభివృద్ధికి

కాశ్మీర్-కుసుమ్

ఇష్టమైన నూనెలో నానబెట్టుడు

సుగంధ చర్మరక్షణ మలామ్

శాంటలక్స్

దురద, గడ్డలు, కాళ్లు, మొటిమలకు

ప్రేమలీలా

ప్రసిద్ధమైన మైసూర్ ఊదుపత్తులు

యునైటెడ్ కన్సర్న్ - మద్రాస్-1.

బ్రాంచి: విజయవాడ.



అమృతతుల్యమైనంటిది

అనంగ ప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు. ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తిని, పటుత్వమును చేకూర్చును. సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి. 30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

మదన మంజరి ఫార్మసీ

184, సెనాబజారు రోడ్డు, మద్రాసు.

బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్స్-పార్కురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడ్డు
వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి



రత్నపురుషవేషాం

మువర్ణము, క్యాల్షియములు కలిపి తయారుచేయబడినది. శుక్లనష్టము, గుండెదడ, నరముల బలహీనము అతిమూత్రము మొ॥ మహా వ్యాధులను హరించును. బలమును, కాంతిని, ధాతుపుష్టిని, యిచ్చును అనేక యోగ్యతా పత్రాలు కలవు. డబ్బా రు. 3-12-0 వి. పి. అ. 14.

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.